క్లుప్తంగా

నేడు వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం

సి.బెళగల్: మండల కేంద్రంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నటు ఆ పార్టీ మండల అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ సీబీ తులసిరెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, కుడా మాజీ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి సాయంత్రం 4 గంటల నుంచి పర్యటిస్తారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు

సి.బెళగల్: మండల పరిధిలోని ముడుమాల, సి.బెళగల్ సచివాలయం -1, సంగాల గ్రామ సచివాలయాలకు చెందిన 11 మంది గ్రామ వలంటీర్లు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ మేరకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ మంజులకు రాజీనామా పత్రాలను అందజేశారు. వీరిలో మహేష్‌కుమార్, విజయ, అంజనేశ్వరి, రాజ్‌కుమార్, రామచంద్రుడు, మమత, సరిత, రవికుమార్(ముడమాల), మనోహర్, సదకత్ అలీ (సి.బెళగల్), సంగాల వలంటీర్ రాఘవేంద్ర ఉన్నారు.

గూడూరులో 14 మంది..



ఎంపీడీఓకు రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

గూడూరు: మండలంలోని మునుగాల గ్రామానికి చెందిన 14 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. ఈ మేరకు ఎంపీడీఓ కుమారి జయశ్రీకి రాజీనామా లేఖలు అందించారు. తాము స్వచ్ఛందంగా రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు.

గడ్డివాములు దగ్ధం



కొండాపురంలో దగ్ధమవుతున్న గడ్డివాములు

సి.బెళగల్: మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇద్దరు రైతులకు చెందిన రెండు గడ్డివాములు దగ్ధమయ్యాయి. ఆదివారం అర్ధరాత్రి అనంతరం గ్రామంలోని కల్లందొడ్డిలో వేసుకున్న గడ్డివాములకు అగ్గిరాజేసుకుని మంటలు చెలరేగాయి. రాముడు, సుదర్శనంకు చెందిన గడ్డివాములు కాలిపోతుండడాన్ని గమనించిన స్థానికులు మంటలను అదుపు చేయాలని యత్నించినా ఫలితం లేకుండా పోయింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే గడ్డివాములు పూర్తిగా కలిపోయాయి. సుమారు రూ.2 లక్షల ఆస్తినష్టం జరగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీదే విజయం

- ట్రైకార్ చైర్మన్ గుండా సురేంద్ర

పాణ్యం: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీదే విజయమని ట్రైకార్ చైర్మన్ గుండా సురేంద్ర అన్నారు. సోమవారం పాణ్యం సమీపంలోని కేఆర్‌ఆర్ తండాలో ఆయన పర్యటించారు. వైఎస్సార్‌సీపీ పాలనలో రాష్ట్రంలోని అన్ని రంగాలు అభివృద్ధి బాట పట్టాయని తెలిపారు. గిరిజనుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. గూడెంల అభివృద్ధి, గిరిజనుల సంక్షేమానికి చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఆయనతో పాటు వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, జోనల్ ఇన్‌చార్జి శంకర్‌నాయక్, ఈశ్వర్, చంద్రనాయక్, వెంకటనాయక్, సేవ్రనాయక్, మంగీనాయక్, రాముడు తదితరులు ఉన్నారు.

పాత పద్ధతిలోనే డ్యూటీ రోస్టర్ వేయాలి

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో నాల్గవ తరగతి ఉద్యోగులకు పాత పద్ధతిలోనే డ్యూటీ రోస్టర్ వేయాలని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కోరారు. సోమవారం వారు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డిని కలిసి విన్నవించారు. గతంలో సార్జంట్ ఆధ్వర్యంలో నాల్గవ తరగతి ఉద్యోగుల డ్యూటీ రోస్టర్ వేసేవారని, ఇప్పుడు కొందరు అధికారులు ఇందులో జోక్యం చేసుకుంటున్నారని, తమను దుర్భాషలాడుతున్నారని వారు ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించి అధికారులు, ఉద్యోగులతో చర్చించి సమస్య పరిష్కరించారు. పాత పద్ధతిలోనూ డ్యూటీ రోస్టర్ వేసేలా ఆదేశాలు జారీ చేస్తామని డాక్టర్ వెంకటరంగారెడ్డి హామీ ఇచ్చారు.

ఆదరించండి.. అండగా ఉంటా

- సోలార్ పరిశ్రమకు భూములు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం
- మంచాలకట్ట చెరువు ఆయకట్టు రైతులకు అండగా ఉంటాం
- గని గ్రామంలో రూ. 20 కోట్లతో అభివృద్ధి పనులు
- చంద్రబాబు మోసపూరిత మాటలు నమ్మొద్దు
- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



గని రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

గడివేముల: ఎన్నికల్లో తనను మరోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అన్ని వేళలా అండగా ఉంటానని పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. గడివేముల మండల పరిధిలోని గని, ఎల్‌కే తండ, ఓండుట్ల, మంచాలకట్ట గ్రామాల్లో సోమవారం రోడ్ షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో రోడ్‌షోకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. మహిళలు హారుతులు పట్టి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పేదలు, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన చెప్పారంటే కచ్చితంగా చేస్తారనే నమ్మకం ప్రజల్లో బలంగా ఉందన్నారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి పట్టం కడితే మరింత సంక్షేమం, అభివృద్ధి చేస్తామన్నారు.

బాబువి బూటకపు హామీలు

చంద్రబాబు మరోసారి బూటకపు హామీలతో అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నారని, ఆయన మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని కాటసాని విమర్శించారు. గతంలో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ఆ తరువాత మేనిఫెస్టోనే మాయం చేసిన ఘనుడు చంద్రబాబు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వంలో పథకాలన్నీ నేరుగా ఇంటికే వస్తాయన్నారు. టీడీపీకి ఓటు వేస్తే ఇప్పుడు అమలవుతున్న సంక్షేమ పథకాలన్నీ ఆగిపోతాయన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలంటే మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో తనతో పాటు ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని 'ఫ్యాన్' గుర్తుకు ఓటు వేసి మంచి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

రైతులకు మంచి చేస్తే టీడీపీ నాయకులకు నచ్చడం లేదు

మంచాలకట్ట ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు ఎస్‌ఆర్‌బీసీ నుంచి నాలుగు మోటార్లతో లిఫ్ట్ ద్వారా చెరువులోకి పంపింగ్ చేయడం జరిగిందన్నారు. ఇలాంటి మంచిపనులు కూడా టీడీపీ నాయకులకు నచ్చడం లేదన్నారు. చెరువు మరమ్మతుల కోసం గని గ్రామంలోని కొంత మంది రైతులకు సాగునీరు అందించేందుకు తవ్విన కాల్వపై టీడీపీ నాయకులు కోర్టులకు వెళ్లారన్నారు. గతంలో మోటర్లకు కరెంటు బిల్లులు చెల్లించలేని టీడీపీ నాయకులు రైతుల నుంచి సేకరించిన డబ్బులతో బిల్లులు కట్టే పరిస్థితి ఉండేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అనంతరం మరో రెండు పెద్ద మోటర్లు వేయించి సోలార్ నిధులతో ఏర్పాటు చేశామని తెలిపారు. దీంతో ఆయకట్టు రైతులు రెండు కార్లు పంటలు పండించుకున్నారన్నారు.



ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలుకుతున్న స్థానికులు

ముస్లింలకు రిజర్వేషన్లు ఉండి తీరాల్సిందే

ముస్లింల రిజర్వేషన్లను రద్దు చేస్తామన్న పార్టీతో జతకట్టిన చంద్రబాబును ముస్లింలు నమ్మడం లేదన్నారు. మరోవైపు మైనార్టీల ఓట్ల కోసం డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్ ఉండాలంటే సీఎంగా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రావాలన్నారు.

చంద్రబాబు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై తప్పుడు ప్రచారం

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై చంద్రబాబునాయుడు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కాటసాని ధ్వజమెత్తారు. భూములపై సంపూర్ణ హక్కులు రైతులకు ఉండేలా చేసిన చట్టం పేరే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అన్నారు. ఈ చట్టం గొప్ప సంస్కరణ అవుతుందన్నారు. జగన్ భూములు ఇచ్చేవాడే కానీ లాక్కునేవాడు కాదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగమద్దమ్మ, సర్పంచ్ కత్తి తులసమ్మ, ఉప సర్పంచ్ ఆనంద్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ శివరామిరెడ్డి, వైస్ ఎంపీపీ కాలునాయక్, నాయకులు ప్రతాపరెడ్డి, రాము, అనిల్‌కుమార్ రెడ్డి, మేఘనాథరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, రఘుమాధవరెడ్డి, చంద్రశేఖరరెడ్డి, వెంకటక్రిష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, బాలచెన్ని పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే గ్రామాల అభివృద్ధి

వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే కాటసాని అన్నారు. గని గ్రామంలో రూ.20 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. గతంలో పొలాలకు వెళ్లే రస్తాలు సరిగా లేకపోవడంతో రైతన్నలు అవస్థలు పడుతున్న విషయాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు ఆనంద రెడ్డి తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. వెంటనే రూ. 6 కోట్లు కేటాయించి బాగు చేయించామని తెలిపారు. అదేవిధంగా గని పాఠశాలను సుమారు రూ.2 కోట్లతో కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా తీర్చిదిద్దామన్నారు. సోలార్ పార్కులో పొలాలు కోల్పోయిన రైతులకు పునరావాసం కల్పిస్తామని చెప్పారు.



ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బీవై రామయ్య, సతీష్ రోడ్‌షోకు తరలివచ్చిన గార్గేయపురం వాసులు

హ్యాట్రిక్ విజయం ఖాయం

- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బీవై రామయ్య, డాక్టర్ ఆదిమూలపు సతీష్
- గార్గేయపురంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం
- భారీగా హాజరైన ప్రజలు

కర్నూలు సిటీ: కోడుమూరు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ఆ పార్టీ కర్నూలు ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య, కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు. కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కొత్తకోట ప్రకాష్‌రెడ్డి, మణిగాంధీతో కలిసి వారు సోమవారం కర్నూలు రూరల్ మండల పరిధిలోని గార్గేయపురంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి ఓటు వేయాలని కోరారు. అనంతరం గ్రామంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భగా భారీగా హాజరైన ప్రజలనుద్దేశించి వారు మాట్లాడారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో పాలనను ప్రజల ముంగిటకే తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. కుల, తమ, రాజకీయాలకు అతీతంగా పలన సాగిస్తున్న జగనన్నను చూసి చంద్రబాబుకు కడుపు మంటగా ఉందన్నారు. అందుకే ఆయన అభివృద్ధికి అడుగడుగునా అడ్డు తగులుతున్నాడన్నారు. 2014 అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఆ తర్వాత ప్రజలను మోసం చేశాడన్నారు. అవే హామీలతో ఏర్పాటు చేసిన మేనిఫెస్టోతో ప్రజలను మరోసారి మోసం చేయడానికి వస్తున్నాడని జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించే జగనన్న ప్రభుత్వం కావాలో, మోసం చేసే చంద్రబాబు ప్రభుత్వం కావాలో ఆలోచించి ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు ప్రసన్నకుమార్, మౌలాలి, మండల కన్వీనర్ మహబూబ్‌బాషా, వైస్ ఎంపీపీ నెహిమియా, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు డి.వాసు, సింగిల్ విండో చైర్మన్లు వినయ్‌కుమార్ రెడ్డి, శేషిరెడ్డి, రమణారెడ్డి, ఎల్లారెడ్డి, బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సత్యంరెడ్డి, పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు ప్రశాంత్, ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ ప్రసాదు, ఎల్లమ్మ ఆలయ చైర్మన్ మహేశ్వరరెడ్డి, ఎంపీటీసీలు హనుమంతు, రామ్‌నాథ్ రెడ్డి, శేఖర్, మాజీ సర్పంచులు పెరుగు భాస్కర్ రెడ్డి, బీచుపల్లి, మాజీ ఎంపీటీసీ చిన్న లక్ష్మన్న, మోహన్‌బాబు, సర్పంచ్‌లు విద్యాసాగర్, శ్రీనివాసులు, గొందిపర్ల గోపాల్, మాజీ కో–ఆప్షన్ మెంబర్ అజీజ్, అల్లావుద్దీన్, పంచలింగాల వెంకటేశ్వరరెడ్డి, నిడ్జూరు సంపత్, జి.శింగవరం వెంకటేశ్వరరెడ్డి, రవిరెడ్డి, ఆదాము, దిగువపాడు గోపాల్ రెడ్డి, వీరభద్రారెడ్డి, సత్యంరెడ్డి, అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు



ప్యాలకుర్తిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న స్టెల్లా సతీష్

కోడుమూరు రూరల్: అర్హతే ప్రామాణికంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘటన జగనన్నకే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ భార్య స్టెల్లా సతీష్ అన్నారు. సోమవారం ప్యాలకుర్తిలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకుడు జగన్ అన్నారు. పేదల ఆర్థికాభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. పేదల మేలు కోరే జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బీవై రామయ్య, సతీష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. గ్రామ సర్పంచ్ లద్దగిరి మెహరున్‌బీ, మాజీ సర్పంచ్‌లు ఉసేనాళం, రంగన్న, కోఆప్షన్ మెంబర్ బందెనవాజ్, ఎంపీటీసీలు సభ్యులు శాంతప్ప, అనసూయమ్మ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ముల్లా సలీం, నాయకులు రామక్రిష్ణారెడ్డి, జుట్ల వెంకటేశ్వర్లు, నాగభూషణం, భాస్కరరెడ్డి, మిన్నెల్ల, రామిరెడ్డి, ఎంరెడ్డి, సులేమాన్,గిడ్డయ్య, రంగన్న పాల్గొన్నారు.

ముమ్మరంగా వైఎస్సార్‌సీపీ నేతల ప్రచారం

కోడుమూరులో సింగిల్‌విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ మాదులు, మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌నాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు మల్లారెడ్డి, తేనేశ్వరరెడ్డి, శివరాముడు, రవిబాబు, మగ్బుల్‌బాషా, రాఘవేంద్ర, లింగమయ్య, గుంటెప్ప, విష్ణుదాసు, వీర, హనుమంతు, నాగేశ్వరరావు, బైన్‌దొడ్డి హనుమంతు ప్రతాప్‌రెడ్డి, సోమన్న, షేక్షావలి, కర్ల, లింగమూర్తి, కర్రె శ్రీనివాసులు, కల్యాణ్ ఆధ్వర్యంలో ఆయా కాలనీల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



కొండపేటలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కోడుమూరు కోటవీధిలో పార్టీ మండల కన్వీనర్ రమేష్‌నాయుడు ప్రచారం

వైఎస్సార్‌సీపీతోనే పేదల సంక్షేమం

ఓర్వకల్లు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేశారని..మరింత మేలు జరగాలంటే మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని సోమయాజులపల్లె, చింతలపల్లె, పాలకొలను గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పోచా బ్రహ్మానందరెడ్డి, కాటసాని రాంభూపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఆచరణ సాధ్యం కానీ హామీలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్న టీడీపీని నమ్మొద్దని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రంగనాథ్‌గౌడు, సింగిల్ విండో చైర్మన్ నాగతిరుపాలు, జేసీఎస్ మండల కన్వీనర్ లోటర్‌బాషా, సర్పంచ్ జయమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు మదన్‌వెంకటరెడ్డి, ఆకుల వెంకటరెడ్డి, అబ్రహాం, స్వాములు, తిరుపాలు, రామకృష్ణ, చింతలపల్లె ఉప సర్పంచ్ వెంకటస్వామి, పెద్ద గిడ్డయ్య, రామమద్దిలేటి, నాగన్న, వెంకటసుబ్బారెడ్డి, వెంకటరామిరెడ్డి, రమేష్, న్యామతుల్ల, కత్తి వెంకటరమణ పాల్గొన్నారు.



ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న కాటసాని ఉమామహేశ్వరమ్మ

టీడీపీ మాయలో పడితే కష్టాలే



ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న కాటసాని శివ నరసింహారెడ్డి

పాణ్యం: ఆచరణ సాధ్యం కాని హామీలు.. కల్లబొల్లి మాటలతో ఓట్లు అడుగుతున్న టీడీపీ నాయకులను నమ్మితే భవిష్యత్తులో కష్టాలు తప్పవని వైఎస్సార్‌సీపీ నాయకుడు కాటసాని శివనరసింహారెడ్డి అన్నారు. సోమవారం పాణ్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాగైనా అధికారంలోకి రావాలని చంద్రబాబు నాయుడు అలవికాని హామీలు గుప్పించారని తెలిపారు. 2019లో 600 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించిన విషయం ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. మరోసారి ఆయన్ను నమ్మే పరిస్థితి లేదన్నారు. వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలతో పేదలను ఆదుకున్నారన్నారు. ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. అప్పటి పాలన.. ఇప్పటి పాలనను బేరీజు వేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. సోలార్ పరిశ్రమ, ప్రాజెక్టులతో స్వయం ఉపాధి అవకాశాలు లభించాయని చెప్పారు. మరోసారు కాటసానిని గెలిపించుకోవాలని కోరారు. అలాగే పాణ్యంలో ఆర్యవైశ్యులు, నాయీ బ్రాహ్మణులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎంపీపీ ఉసేన్‌బీ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సద్దల సూర్యనారాయణరెడ్డి, నాయకులు బద్రినాథ్‌రావు, కరుణాకర్‌రెడ్డి, పాలం చంద్రశేఖర్ రెడ్డి బచ్చు కృష్ణమూర్తి, రమణయ్య, సుబ్బరాయుడు, గురురాజారావు, ఎల్లగౌడ్, టైలర్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో శివనరసింహారెడ్డి

సంక్షేమ పాలనకు పట్టం కట్టండి

కల్లూరు: సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని కాటసాని శివనరసింహారెడ్డి అన్నారు. సోమవారం ఉలిందకొండ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మంచి చేసిన వాళ్లకే పట్టం కట్టాలని కోరారు. జగనన్న పాలనలో ప్రతి గడపకు లబ్ధి చేకూరిందన్నారు. నాయకులు ఉలిందకొండ రమణారెడ్డి, వెంకటరమణ పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ప్రారంభం

కర్నూలు (టౌన్): స్థానిక ఏ.క్యాంపులోని ఇందిరా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో సోమవారం పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ పక్రియ ప్రారంభమైంది. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం 8 గంటలకే సెంటర్‌లో ఏర్పాటు చేసిన 6 కౌంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈనెల 8 వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ సెంటర్‌కు రాలేని వారికి హోమ్ ఓటింగ్ అవకాశం ఉంటుందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. మొదటిరోజు సాయంత్రానికి 6 కౌంటర్లలో 1,254 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.



ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఉద్యోగులు

బీజేపీది నియంత పాలన



మాట్లాడుతున్న సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎం.ఎ.బేబి

కల్లూరు: బీజేపీది నియంత పాలన అని.. ఆ పార్టీని ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎంఏ బేబి అన్నారు. సోమవారం సాయంత్రం కల్లూరు చెన్నమ్మ సర్కిల్‌లో ఇండియా కూటమి అభ్యర్థులకు మద్దతుగా సీపీఎం ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024 పార్లమెంట్ ఎన్నికలు దేశానికి చాలా కీలకమని పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ, రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అబద్ధాలనే ఆయుధంగా చేసుకుని పాలన చేస్తున్నారని విమర్శించారు. బీజేపీ నాయకులు రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు గఫూర్, సీపీఎం పాణ్యం అభ్యర్థి గౌస్ దేశాయ్, నంద్యాల కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీ నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమ రాజ్యం

కల్లూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న సారథ్యంలోనే సంక్షేమ రాజ్యం తెచ్చుకునేందుకు ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి పాణ్యం ఎమ్మెల్యేగా కాటసాని రాంభూపాల్‌రెడ్డిని, నంద్యాల ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించుకుందామని కల్లూరు అర్బన్ 32వ వార్డు కార్పొరేటర్ సాన శ్రీనివాసులు అన్నారు. సోమవారం కల్లూరు అర్బన్ 32 వార్డులోని వివిధ కాలనీలో అధిక సంఖ్యలో మహిళలు, యువతతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకులు చెప్పే మోసపూరిత మాటలు, నెరవేర్చలేని హామీలున్న మేనిఫెస్టోను నమ్మవద్దన్నారు. నవతర్నాల పథకాలు కొనసాగలంటే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఆదరించాలన్నారు. అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. పాణ్యం ఎమ్మెల్యేగా మరోసారి కాటసాని రాంభూపాల్‌రెడ్డిని గెలిపించుకుంటే వార్డు మరింత పురోభివృద్ధి చెందుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.శివ, యస్వంత్, బాబు, షేక్షావలి రాజు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే ఉజ్వల భవిష్యత్తు



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గూడూరు:, వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందని మున్సిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ పీఎస్ అస్లామ్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఎల్.వెంకటేశ్వర్లు అన్నారు. మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటే అన్ని వర్గాలకు మరింత మేలు జరుగుతుందని.. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. సోమవారం పట్టణంలోని సంజీవయ్య నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కౌన్సిలర్లు కలామ్, షేక్‌షావళి, ఎరుకలి బజారి, దస్తగిరి, విజయ్, టీచర్ కిషోర్, నాయకలు గిడ్డయ్య, ఉగ్ర, తెలుగు గంగాధర్, మధు, సత్యాలు, బొజుగు ప్రభాకర్ పాల్గొన్నారు.



గొల్లలదొడ్డిలో ఇంటి వద్దే ఓటు వేస్తున్న దివ్యాంగుడు కురువ లక్ష్మన్న

ఇంటి వద్దే ఓటు

సి.బెళగల్: మండలంలో ఇంటి వద్దే ఓటు వేసేందుకు అర్హత పొందిన ఒకే ఒక్కడు గొల్లలదొడ్డి గ్రామానికి చెందిన కురువ లక్ష్మన్న సోమవారం తన ఇంటి దగ్గరే ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు దివ్యాంగుడు అయిన లక్ష్మన్న ఫారం–12డీతో పాటు అతడి అనుమతి పత్రాలతో మండల ఎన్నికల అధికారులు లక్ష్మన్నకు ఇంటి దగ్గర ఓటు వేసే అవకాశం కల్పించారు. సోమవారం పీఓ గోనేనాయక్, ఏపీఓ సౌజన్య గ్రామానికి చేరుకుని లక్ష్మన్నతో ఓటు వేయించారు. ఓటరుకు కుడి చేతి చూపుడు వేలుపై సిరా గుర్తును వేశారు.



సిరా గుర్తు చూపుతూ..